01ATP01F_01ATP01F.qxd 01-10-2025 PM 11:33 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 02 అక్టోబర్ 2025 పేజీలు : 04


# సూపర్ సిక్స్ పథకాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం

**- కియా పరిశ్రమ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి. - రాబోవు రోజుల్లో పేదవారికి పక్కా గృహాలు కొత్త రేషన్ కార్డులు మంజూరు**
**- మీరు చూపించిన అభిమానం ఎన్నటికీ మరువను మీ రుణం తీర్చుకుంటాను - పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత**



పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత



మంత్రి సవిత పై పూల వర్షం కురిపిస్తున్న గ్రామస్తులు.

**రొద్దం. అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అనారోగ్యంతో మంచాన పడిన బాధితులకు స్వయాన పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవిత రాకతో చెరుకూరు గ్రామస్తులు బాణాసంచ పేల్చుతూ వీధి వీధినా పెద్ద ఎత్తున పూల వర్షం కురిపించారు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు అనంతరం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉద్దేశించి మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచి ప్రతి ఒక్క పేదవారి కుటుంబంలో పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నాడు మీరు కూడా నన్ను ఆశీర్వదించి మంచి మెజారిటీ తీసుకుని వచ్చి నన్ను ఈ రోజు ఈ స్థాయిలో ఉంచినందుకు మీకు ఎప్పుడు రుణపడి ఉంటానని మీ గ్రామంలో సమస్యలను తీర్చే విధంగా తొందరలోనే ప్రణాళికలు సి ద్ధం చేస్తామని మండల వ్యాప్తంగా 7352 పెన్షన్లు కూటమి ప్రభుత్వం ఇస్తున్నామని చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకంతో 13000 రూపాయలు ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ ఇస్తున్నామని దీపం 2 పథకం పేరిట ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు అందిస్తున్నామని స్త్రీ శక్తి పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసామని అన్నదాత సుఖీభవ పథకం పేరిట రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చొప్పున అందిస్తున్నామని ఇల్లు కట్టుకునే పేదలు ఇబ్బంది పడకూడదని దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని అమలుపరచమని పేదవాని కడుపు నింపడానికి అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని ఎన్డీఏ కూటమి ఏర్పడిన వెంటనే మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ తో నిరుద్యోగులకు వారి జీవితాలలో వెలుగు నింపామని నాలుగో తారీఖున ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు వారి ఖాతాలో జమ జేపోతున్నామని ఏడాదిన్నెరకాలంలోనే సుమారుగా 73 సీసీ రోడ్లు 6 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని తొందరలోనే మరిన్ని సిసి రోడ్లకు భూమి పూజ చేపడుతామని ఉప్పరపల్లి చోలే మరి గ్రామాల రోడ్లకు త్వరలోనే భూమి పూజ చేస్తామని తాలియాజే నా ఆగిపోయిన ఎన్ జే పీ భవనాన్ని త్వరలోనే ఏ ప్రా రి చేయబోతున్నామని నెల్లూరు ఆర్ కొట్టాల దొరకట్ట పెద్దకూటిపల్లి కందుకూర్లపల్లి నల్లూరి నుండి దండేపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు పూర్తి చేసామని మండల వ్యాప్తంగా అర్హులైన 191 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విషం కక్కుతున్నారని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు పలు అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలియజేసింది గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మంత్రి సవిత అధికారులపై మండి పడటం జరిగింది అదే గ్రామానికి చెందిన బోయ పార్వతమ్మ పక్క గృహం కట్టి మూడు ఏళ్ళు దాటిన బిల్లులు పడలేదని హౌసింగ్ అధికారి ఖాజానైముద్దీన్ బిల్లు పెట్టాలని మా వద్ద డబ్బులు తీసుకున్నారని తెలియజేయడంతో మంత్రి సవిత ఒకింత అసహనం వ్యక్తం చేసింది కార్యక్రమం అనంతరం వివరాలు తెలుసుకునేందుకు పాత్రికేయులు బోయపార్వతమ్మ ఇంటి వద్దకు వెళ్లగా లబ్ధిదారులపై హౌసింగ్ అధికారి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్ ఎస్ఐ నరేంద్ర ఈ ఓ ఆర్ డి గోవిందప్ప అన్ని శాఖల అధికారులు కూటమి నాయకులు నరహరి మాధవ నాయుడు చిన్నపయ్య వెంకటరామిరెడ్డి యు నరసింహులు మారెప్ప రామచంద్ర ఈ పవన్ శ్రీనాథ్ చౌదరి ఈసీ హరీష్ అరుణ్ కుమార్ రెడ్డి చిన్నమంతురు పవన్ సిద్దన్న ఉమా శంకర్ తిరుపాల్ నాయుడు రుద్ర గ్రామస్తులు క్రిష్టప్ప నాగరాజు చౌడప్ప అంజి ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



వృద్ధ మహిళను పెన్షన్ వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత.












# అంత తోపువైతే.. ఐదేళ్లలో ఇళ్లు ఎందుకు కట్టలేదు

**- మీ బెదిరింపులకు, మీ బుక్కులకు భయపడే వారు ఎవరూ లేరు - ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్..**
**- రామగిరి మండలంలో పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత - అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న ఎమ్మెల్యే**



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పేదలకు ఇళ్లు నిర్మిస్తామని కోట్ల రూపాయలు అవినీతి చేసిందే కాకుండా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడం టూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంత తోపువే అయితే ఐదేళ్లలో ఎందుకు ఇళ్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు ఇంటింటికి వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 7 గంటలకే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఇది జరుగుతోందన్నారు. ఇంకా అర్హత ఉన్న వారికి పింఛన్లు అందిస్తామన్నారు. భర్త చనిపోయిన వారికి కుటుంబంలో పింఛన్ తీసుకుంటున్న వారు చనిపోతే అర్హత ఉండి కూడా ఇంకా కొందరికి అందడం లేదన్నారు. ఇలాంటి వాటిపై త్వరలోనే సర్వే చేసి అర్హులకు ఇస్తామన్నారు. గతంలో రేషన్ కార్డుల మీద జగన్ రెడ్డి ఫోటోలు వేసుకుని పబ్లిసిటీ చేసుకున్నారని, కానీ అలాంటివి ఏమీ లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరుతో ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. రాక్రీట్ సంస్థ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లలో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్ల పాటు పేదల సొమ్మును దోపిడీ చేసిందే కాక.. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ఇళ్లు కడుతానంటున్నారన్నారు. దీనికి తోడు నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తల్ని, నాయకుల్ని రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# రేపటి నుంచి కొత్త టీచర్లకు శిక్షణ

**- జిల్లా వ్యాప్తంగా నాలుగు సెంటర్లు ఏర్పాటు - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఈ నెల మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో జరుగుతుందని, కావున కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కొత్త టీచర్లు శుక్రవారం ఉదయం 7 గంటలకు వారి వారి శిక్షణ కేంద్రాలలో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆలస్యంగా హాజరైన వారు లేదా ముందే వెళ్లిపోయిన వారు గైర్హాజరుగా పరిగణించబడుతుందన్నారు. ఈ శిక్షణా రోజుల్లో వంద శాతం హాజరు తప్పనిసరి అన్నారు. ప్రతి అభ్యర్థి లేటెస్ట్ ఆండ్రాయిడ్ ఫోన్ తీసుకురావాలన్నారు. అపాయింట్మెంట్ ఆర్డర్ (నియామక పత్రం) వెంట తీసుకొని రావాలన్నారు. అలాగే అభ్యర్థులు తమకు వ్యక్తిగతముగా అవసరం అయ్యే మందులు, శిక్షణ జరుగు రోజులకు సరిపడా దుస్తులు, దుప్పట్లు, ఇతర వ్యక్తిగత వస్తువులు వెంట తెచ్చుకోవాలన్నారు.

బుక్కరాయసముద్రంలోని విజయ భారతి డీఎడ్ కళాశాలలో సోషియల్ స్కూల్ అసిస్టెంట్, ఎస్ఏ పీఈ, ఎస్ఏ సోషల్ ( ఉర్దూ) 250 మంది, బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడు సమీపంలో ఉన్న ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో ఎస్జిటి తెలుగు 147 మంది, అనంతపురము రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఉన్న వివేకానంద జూనియర్ కళాశాల సెంటర్ 1లో ఎస్ఏ లాంగ్వేజెస్ (తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ) 164 మంది, అక్కడే సెంటర్ 2లో ఎస్ఏ నాన్ లాంగ్వేజెస్ (బి.ఎస్ మ్యాథ్స్, పిఎస్, ఎస్జీటీ ఉర్దూ), కన్నడకి సంబంధించిన 200 మంది కొత్త టీచర్లు శిక్షణకు హాజరు అవుతున్నారన్నారు. కావున అభ్యర్థులు వారి వారి శిక్షణా కేంద్రాలలో తప్పనిసరిగా హాజరు కాగలరన్నారు. ఇందులో ఎవరికీ ఎటువంటి మినహాయింపు ఉండదన్నారు. ఎవరైనా అభ్యర్థులు శిక్షణకు హాజరు కానట్లయితే అటువంటి వారు రాష్ట్రస్థాయిలో ఇచ్చే శిక్షణ కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మాత్రమే నియామక స్థలం ఇవ్వబడును అని అన్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్:**



శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ఈ నెల మూడో తేదీ నుండి కొత్త టీచర్లకు జరుగుతున్న రెసిడెన్షియల్ శిక్షణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పరిశీలించారు. బుధవారం బుక్కరాయసముద్రంలో ఉన్న శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష ఏపీసీ లను అడిగితెలుసుకున్నారు. కొత్త టీచర్లకు శిక్షణ ముగిసే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా అధికారి శ్రీదేవి, గుత్తి డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి, స్థానిక మండలాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

**- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నాం - పింఛన్ల పంపిణీలో ఎంపీ బీకే పార్థసారథి**



రాచానపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీ, నాయకులు.

**అనంతపురం రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ఎంతో కృషి చేయడం జరుగుతుంద ని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవు తుందనీ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చు తున్నామని హిందూపురం పార్లమెం టుసభ్యులు బి.కెపార్థసారథి తెలిపా రు. బుధవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో, స్థానిక టిడిపి నాయకులు, అధికారులతో కలిసి ఆయన పింఛన్దారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి వర్గముపైన దాడులు అక్రమ కేసులు బనాయించి, ప్రజలను అనేక కష్టాలు పెట్టడంతో పాటు, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, కానీ మా ప్రభుత్వంలో అలా కాదు అన్యాయం చేస్తున్న వారిపై చట్టం తన పని తను చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్క టీగా నెరవేరుస్తూ సీఎం నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ దారులకు 3000 అందించడానికి ఐదు సంవత్సరాల కాలం పట్టిందని, కానీ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పెన్షన్ దారులకు 4వేలు, 6వేలు, 15 వేలు అందించడంజరుగుతుందన్నారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రం పెనిసిందార్లకు ఈ విధంగా పెన్షన్ అందించడం లేదని దేశంలో అత్యధిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఏపీనేని అన్నారు. అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులు అక్కులప్ప ( బుజ్జయ్య ), కురవ సంఘం మండల అధ్యక్షుడు బండి ఈశ్వరయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు, అదేవిధంగా సిండికేట్ నగర్‌లో గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ను సందర్శించి ఆమెకు ప్రత్యేక పూజలునిర్వహించి, తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం రాచనపల్లి టిడిపి నాయకులు శివాలయ అభివృద్ధికి, సచివాలయ సమీపంలో సిసి రోడ్డు నిర్మాణానికి, అదేవిధంగా స్మశాన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎంపిటీసీ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, స్టోర్ డీలర్ పసల ఆదినారాయణ, గ్రామకమిటీ అధ్యక్షులు మంజునాథ్, బిల్లా నాగరాజు, పూత్తా ఎర్రి స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, టిడిపి నాయకులు అక్కులప్ప, ఈశ్వరయ్య, గోపాల్,ఈశ్వర్ రెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి హుస్సేన్, రవి, నాగరాజు, వెంకటేశు, వీరేష్, వెంకట్ రాముడు,డ్రైవర్,వెంకట్రాముడు, రాజా, వెంకట, మహేష్, మంజు, టిడిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్త దినపత్రిక యూనిట్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ



**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

అనంతపురం వార్త యూనిట్ కార్యాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఘనంగా ఆయుధ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్త యూనిట్ మేనేజర్ మధుసూదన్, బ్యూరో ఇన్చార్జి భోగేశ్వర్ రెడ్డి , యాడ్స్ ఇంచార్జి శ్రీధర్, ప్రొడక్షన్ ఇన్చార్జి శ్రీనివాస్, టెక్నికల్ ఇన్చార్జి మియా సాహెబ్, ఎడిషన్ ఇంచార్జి బాలకృష్ణ, సీనియర్ సబ్ ఎడిటర్ రాజశేఖర్,రవి తదిత ర వార్తా సిబ్బంది పాల్గొన్నారు.. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వార్త యూనిట్ కార్యాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు.



ఆయుధపూజ చేస్తున్న దృశ్యం

# అనంతపురం అర్బన్ ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్టర్ బాధ్యతలు స్వీకరణ

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఇస్మాయిల్

అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ సబ్‌రిజిస్టర్‌గా ఇస్మాయిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ రమణ రావు సస్పెండ్ అయ్యారు. అలాగే మరొక సబ్ రిజిస్టర్ యూనస్ ను ఆకస్మికంగా తాడిపత్రి సబ్ రిజిస్టర్ (ఎఫ్‌ఎసి)గా బదిలీ చేశారు. దీంతో అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఇస్మాయిల్ కు ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్టర్ గా నియమిస్తూ డీఐజీ విజయలక్ష్మి మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

**సెలవు పై వెళ్లేందుకు ఇస్మాయిల్ ప్రయత్నం :**

అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్టర్‌గా పనిచేస్తున్న ఇస్మాయిల్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అక్కడ మరొక సబ్ రిజిస్టర్ లేకపోవడం, ఒక్కరే కావడంతో రిజిస్ట్రేషన్లకు ఎక్కువ డాక్యుమెంట్లు వస్తుండడంతో వాటిని కనీసం పరిశీలించడానికి సమయం కూడా లేకపోవడం, అంతేకాకుండా మరొక సబ్ రిజిస్టర్ కూడా లేకపోవడం, ఏ చిన్న తప్పు జరిగిన క్షణం కూడా ఆలోచన చేయకుండా మమ్మల్ని బలి చేస్తారని, అంతేకాకుండా గతంలో పనిచేసినప్పుడు కూడా అనేక ఒత్తిళ్లు వచ్చాయని, ఇలాంటి ఒత్తిళ్ల వలన ఇద్దరు సబ్ రిజిస్టర్లు బలి అయ్యారని, అలాంటి పరిస్థితుల నుండి తప్పించుకోవడానికి సెలవు పై వెళ్లడం ఒకటే మార్గమని, ఆ విధంగా దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు పలువురు డాక్యుమెంట్ రైటర్లు చర్చించుకుంటున్నారు.

## పెన్షన్ల పంపిణీ ఆకస్మికతనిఖీ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించండి



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం కోనాపురం గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు పెన్షన్ పంపిణీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లి పంచాయతీ అధికారులు అనిత ప్రియాంక కిషన్ మల్లేశ్వరి నాయకులు సోమశేఖర్ దండు తిప్పేస్వామి నల్లమల్ల దండు కరేగౌడ నాగరాజు హనుమంత రాయుడు రవీంద్ర జయరాజు పెన్షన్ దారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు కోనాపురం గ్రామంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లి ఆధ్వర్యంలో గ్రామాలలో దసరా పండుగ సందర్భంగా ఈరోజు శానిటేషన్ పారిశుద్ధ్య పనులకు సంబంధించి రోడ్లపై మురికి గుంతలు ఉండడంతో మట్టిని వేసి చదును చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు పంచాయతీ కార్యదర్శి అనిత ఇంజనీరింగ్ సహాయకులు కిషన్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంపీడీవో సన్మానించిన బిజెపి నాయకులు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త**



ఎంపీడీవోను సన్మానం చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఉమాదేవిని బిజెపి నాయకుడు ఆంజనేయులు బిజెపి మండల అధ్యక్షుడు పాతలింగ ఎంపీడీవోను సాలువతో సత్కరించి మండల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు

## జిఎస్టి తగ్గింపు పై ట్రాక్టర్ ర్యాలీ

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్లో బుధవారం అగ్రికల్చర్ గోపాల్ ఆధ్వర్యంలో జిఎస్టి తగ్గింపు పై ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రభావతమ్మ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం జీఎస్టీ ని రెండు స్లాబుల పరిధిలోకి తెచ్చి రైతులకు సామాన్య ప్రజలకు దసరా దీపావళికానుక అందించారని ప్రతిఒక్కరూ జిఎస్టి తగ్గింపుకు అనుగుణంగా వ్యాపారులు జీఎస్టీ తగ్గింపు పై తగ్గించిన జిఎస్టి కి ప్రజలకు అందించాలని అన్నారు అనంతరం ఏవో మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు పై రైతులకు ట్రాక్టర్ వాటి అనుబంధ పరికరాలు మైక్రో ఇరిగేషన్ పై జిఎస్టి తగ్గింపు సామాన్య ప్రజలకు ఒకవరమని అన్నారు ప్రతిఒక్కరూ జీఎస్టీ తగ్గింపుపై తగ్గిన జీఎస్టీని తెలుసుకొని వస్తువులు కొనాలని ఏ దేనిపై ఎంత జీఎస్టీ తగ్గిందని Plastic వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి సింగల్‌విండో అధ్యక్షుడు ఓబులేసు బిజెపి మండలనాయకులు ఆంజనేయులు పాతన్న ఏఈఓ కిరణ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లికిత ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గింపు పై అవగాహన ర్యాలీ

**కనేకల్లు అక్టోబర్ 01 ప్రభాతవార్త**



జీఎస్టీ పై అవగాహన ర్యాలీ చేస్తున్న అధికారులు

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కనేకల్ బస్టాండ్ ఆవరణంలో రైతులకు వ్యవసాయ యాంత్రికరణలో ప్రస్తుతం అమలవుతున్న జీఎస్టీ మీద స్థానిక మండల వ్యవసాయ అధికారి ఆర్డీ జగదీష్ బాబు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ మరియు ఎంపీడీవో సమక్షంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి జగదీష్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు జరుగుతున్న లబ్ధి గురించి అందులో రైతులకు జీఎస్టీ ద్వారా వ్యవసాయ పరికరాల మీద 18 శాతం నుండి5 శాతం వరకు తగ్గించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా మేజర్ పంచాయతీ ప్రసాద్ కార్యదర్శి స్థానిక రైతులు. వ్యవసాయ శాఖ సిబ్బంది. పంచాయతీరాజ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కంబదూరులో ఆర్ఎస్ఎస్ శతజయంతి కవాతు

**కంబదూరు ,అక్టోబర్ 01, ప్రభాతవార్త**



కవాతు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలో బుధవారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విజయదశమి ఉత్సవ కవాతు నిర్వహించారు. కవాతు అనంతరం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో వేల సేవ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. దాదాపు 40 దేశాలలో సంఘ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. కులాలబేధం విడనాడిహిందువులంతా బంధువులుగా మెలగాలని ఆకాంక్షించారు. హిందు ధర్మరక్షణ ప్రతి గ్రామానికి విస్తరింపజేయడమే ఆర్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ,హిందూ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్

## టౌన్‌బ్యాంక్ మాజీ డైరెక్టర్‌పై దాడి - తీవ్ర గాయాలు

**గుత్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

గుత్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డిపై కోట ప్రాంతానికి చెందిన అఫ్జల్‌తో పాటు మరి కొంతమంది దాడికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా అతనిని తీవ్రంగా గాయపరిచారు. ఆర్థిక లావాదేవీల కారణంగా ఏర్పడిన మనస్పర్థలతో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. బాధితుడిని స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రం తరలించారు. దాడికి పాల్పడిన సంఘటన మొత్తం సిసి కెమెరాలో రికార్డు అయింది. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గా మాత అలంకారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి

**బెలుగుప్ప, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



బెలుగుప్ప మండల పరిధిలో బూదిగుమ్మ రామసాగ్రంలో దసరా శరణ్ణవరాత్రులలో దుర్గామాత అలంకారంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని అలంకరించారు. ఈ పూజా కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి జడ్పిటిసి కె.మమత, కె.త్రిలోక్‌నాథ్‌రెడ్డి, దుర్గామాత అమ్మవారికి పూజలు, అభిషేకాలు, ప్రత్యేకంగా నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేస్తూ, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా తగ్గపర్తి గ్రామంలో తగ్గపర్తమ్మకు కాళికా మాత అలంకారంచేసి వచ్చినభక్తాదులందరూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయంలో ఆయుధ పూజ



తహశీల్దారు కార్యాలయంలో ఆయుధ పూజ

**బెలుగుప్ప, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో దసరా పండుగకు తహశీల్దారు అనిల్‌కుమార్, డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్ ఆధ్వర్యంలో ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జరిగే దసరా పండుగకు కంప్యూటర్స్‌కు, టీవిలకు, పరికరాలకు పూలహారాలు వేసి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటలు పుష్కలంగా పండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే తహశీల్దారు గురుబ్రహ్మ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు, మండలంలో పని చేసే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

**కంబదూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి

విజయదశమి పండు గను పురస్కరించుకుని కంబదూరు మండల టీడీపి కార్యకర్తలకు, ప్రజలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, టీడీపి కార్యకర్తలకు సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన రామ్మోహన్ చౌదరి

**కంబదూరు , అక్టోబర్ 1, ప్రభాత వార్త**

కంబదూరు మండల పరిధిలోని ఒంటారెడ్డి పల్లి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు వృద్ధులకు, పెన్షన్లు పెంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభాతవార్త కథనంపై జిల్లా కలెక్టర్ స్పందన

**గుంతకల్లు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

"మున్సిపల్ కార్యాలయంలో వసూల్ రాజా" అన్న ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం స్పందించారు. దీనిపై వివరణ ఇవ్వాలని మున్సిపల్ అధికారులను కోరినట్లు తెలిసింది.

## పాలసముద్రంలో...తెలుగు తమ్ముళ్లచే పెన్షన్ల పంపిణీ

### -సింగిల్‌విండో అధ్యక్షులు చంద్ర ఆధ్వర్యంలో పాలసముద్రంలో పెన్షన్లు అందజేత

**గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



ఇంటింటా పెన్షన్ల పంపిణీలో టిడిపి నేతలు

గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామ పంచాయతీలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఇటీవల పక్షపాతంతో భాదపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేపల నరసింహప్ప, ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలు విరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నరసింహప్ప (గవాచి)కు ఆర్థిక సాయం అందచేశారు. అదేవిధంగా పంచాయతీలోని పలువురికి పలు రకాల పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, మనోహర్, జయచంద్రరెడ్డి, మూర్తి, గంగాధర్, సన్నీ, అంజి (ఫీల్డ్ అసిస్టెంట్), ఇర్షద్, మల్లి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

**లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



మహిషాసురమర్దిని అలంకారంలో దుర్గాదేవి

లేపాక్షి వీరభద్ర ఆలయంలో వెలసిన దుర్గాదేవి బుధవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమార్ లు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆయుధాల పూజ సందర్భంగా దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం భక్తులకు ఈడిగ రమేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, అనిల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు, శ్రీరామ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన డీలర్ శ్రీనివాసులు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న స్టోర్ డీలర్ కే శ్రీనివాసులు.

**అనంతపురం రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతకు, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు అనంత రూరల్ మండలం సోమల దొడ్డి పంచాయతీ పాములాయి గ్రామ స్టోర్ డీలర్ కె. శ్రీనివాసులు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు, యువ నాయకులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థకు, అదేవిధంగా పరిటాల కుటుంబ సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని, పరిటాల కుటుంబానికి ఆ దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.

## కొండూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



కొండూరులో పెన్షన్లను పంపిణీ చేస్తున్న టూరిజం శాఖ డైరెక్టర్

మండలంలోని కొండూరు గ్రామంలో టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, గ్రామ సర్పంచు సిద్ధార్థ, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్‌లు బుధవారం ఇంటింటా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా మొదటి రోజునే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటా పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, నాయకులు నాగరాజు, సిద్ధలింగప్ప, శివప్ప, వెంకటేష్, తిరుమలేష్, మూర్తి, జయరాం, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఓబులాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, టిడిపి నాయకులు రవి, నరేష్, పరమేష్, నాగార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి లో పంచాయతీ కార్మికులకు దుస్తులు నిత్యవసర సరుకులు పంపిణీ



పంచాయతీ కార్మికులకు దుస్తులు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లిగ్రామపంచాయతీలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ రెండు రకాల దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము దసరా పండగ ఒక్కరోజు ముందు పంచాయతీ కార్మికులకు రెండు రకాల దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా వారికి రెండు రకాల దుస్తులు తోపాటు దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుడిబండ అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కేశవరెడ్డి, తహశీల్దారు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప లు తగ్గిన జిఎస్టి ధరలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ శాఖలో రైతులకు వ్యవసాయ పరికరాలపై జిఎస్టి 12 నుండి 5 వరకు తగ్గించడం వంటి అంశాలను రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులకు తక్కువ ధరలోనే వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అన్నీ కూడా తక్కువ ధరలో అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని రైతులందరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం రైతులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, బిజెపి మండల అధ్యక్షులు ఉమేష్, తెదేపా జిల్లా లింగాయిత్ అధ్యక్షులు దుర్గేష్, ఎంపీటీసీ సభ్యులు వనజ శశిధర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బీమరాజు, మాజీ హాస్పిటల్ చైర్మన్ శివకుమార్, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్, రైతు సేవ కేంద్రం అధికారులు ప్రకాష్, నాగేష్, సృజన్, కేకే పాల్యం లక్ష్మణ, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలవ అడ్వాన్స్ జన్మదిన వేడుకలు

**గుమ్మఘట్ట అక్టోబర్ 01 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న విప్ కాలవ

మండలంలోని కలుగోడు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు నగదు పంపిణీ చేసిన అనంతరం క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అడ్వాన్స్ జన్మదినం సందర్భంగా కలుగోడు గ్రామంలో మండల నాయకులు గ్రామ నాయకులు ప్రజలు అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో రజక్ వలి, ఎంపీడీఓ జయరాములు, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంఛార్జి కాలువ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు, బిటిపిచైర్మన్ కాలువ రాజు, వీరపురం సర్పంచ్ నాగరాజు, బెలోడు సంజీ వ శ్రీరాములు, ముత్తయ్య, ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ బెస్త మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి అంజి, బెస్త సురేష్, పై దొడ్డి రాజు, బిటిపి కుమర్ స్వామి, రాజు, సత్యనారాయణ, కెపి కుంట రాముడు, కలుగోడు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ సంస్కరణల ఫలాలు పేద, మధ్యతరగతి వర్గాలకు అందాలి

### -జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో అధికారులను కోరిన టీడీపీ నాయకులు-జీఎస్టీ స్లాబ్ రేట్ల తగ్గింపు, తొలగింపులపై అవగాహన కార్యక్రమం, ప్రదర్శన-తగ్గిన నిత్యవసరాలు, వ్యవసాయ పరికరాల గూర్చి వివరించిన వ్యాపారులు



జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలు పేద, మధ్యతరగతి వర్గాలకు చేరేలా చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అప్పుడే ప్రభుత్వాల ఉద్దేశం నెరవేరుతుందని తెలుగుదేశం పార్టీకు చెందిన లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, వజ్రకరూరు



ట్రాక్టర్లతో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, కూటమి నాయకులు

మండల అధ్యక్షులు నూతేటి వెంకటేష్, ఉరవకొండ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మాజీ ఎంపీపీ సి.నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు యేళ్ల తిమ్మప్ప, ప్యారం కేశవానంద, కట్టుబడి ఖలంధర్, మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఎం.వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ అధ్యక్షతన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం, వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శన, అవగాహన ర్యాలీ జరుగగా వారు హాజరయ్యారు. అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించిన స్లాబ్ రేట్లు గతనెల 22వ తేదీ నుండి అమలులోకి రాగా క్షేత్రస్థాయిలో నేటికి సక్రమంగా అమలు జరుగడంలేదన్నారు. ముఖ్యంగా రిటైల్ దుకాణాల్లో నిత్యవసరాలు, ఇతరత్రా వస్తువుల రేట్లు తగ్గినపుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ జీఎస్టీ 56వ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలను ఆమోదించిందన్నారు. సాధారణ ప్రజలు, ముఖ్యంగా రైతుల జీవితాలను మెరుగుపర్చేలా సంస్కరణలు ఉన్నాయన్నారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను సాధించడంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పరికరాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, అక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లకు ఇదివరకు 12శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు దాని ని 5శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ట్రాక్టర్ విడిభాగాలు, రోజువారి నిత్యవసరాలు, కిరాణి సామాగ్రికు ఇదివరకు 18శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు 5శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఆరోగ్యం, జీవిత బీమాకు ఇదివరకు 18శాతం, దుస్తులు, పాదర క్షలకు 12 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు పూర్తిగా తొలగించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, ఆర్ఐ టి.రామకృష్ణ, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, టీడీపీ నాయకులు పి.నిరంజన్‌గౌడ్, ఎం.రామాంజినేయులు, బి.గోపాల్, పెద్దముష్టూరు రామకృష్ణ, కుమారస్వామి, బి.సుధాకర్, శంకర సుదర్శన్, ఇంద్రావతి సుధాకర్, తాజుద్దీన్, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రేబీస్ నివారణ దినోత్సవం

**శ్రీ సత్యసాయి జిల్లా వైద్యుము అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ ఫైరోజ్ బేగం ఆధ్వర్యంలో జాతీయ రేబీస్ నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా, ఆయన రేబీస్ వ్యాక్సిన్‌ను కనుగొన్నందుకు గౌరవార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈఏడాది మీరునేను సమాజం భాగస్వామ్యంతో రేబీస్‌నివారిద్దాం అనేనినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. రేబీస్ అనేది కుక్కలు, పిల్లులు, అడవి జంతువుల ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని, ఒకసారి సోకితే చికిత్స లేకుండా ప్రాణాంతకమవుతుందని తెలిపారు. అయితే రేబీస్ పూర్తిగా నివారించగల వ్యాధి అని వైద్యులు స్పష్టం చేశారు. నివారణకు కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబీస్ టీకాలు వేయాలని, వీధి కుక్కల నుంచి జాగ్రత్త వహించాలని, కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసి దగ్గరలోని ఆసుపత్రిని సంప్రదించాలన్నది ప్రజలకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందిస్తే రేబీస్ ఫ్రీ సొసైటీ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐవో, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్, పిఓ ఆర్ బి ఎస్ కే, ఎన్సి డి డాక్టర్ సునీల్, డెమో బాబా ఫక్రుద్దీన్, జిల్లా ఎపిడమాలజిస్ట్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




జాతీయ రేబిస్ నివారణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ

03ATP01_03ATP01.qxd 02-10-2025 AM 12:10 Page 1



## గాండ్ల సంజీవయ్యను పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త



గాండ్ల సంజీవయ్యను పరామర్శిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గాండ్ల సంజీవయ్యను మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర ంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొంది చిన్నమట్లగొంది గ్రామానికి వచ్చిన గాండ్ల సంజీవయ్యను ఆయన నివాసానికి మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు చెవిరెడ్డి, ఎల్. రాజు, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, శివమ్మ, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ
### - టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం పార్లమెంట్ సభ్యు లు అంబికా లక్ష్మినారాయణ సూచనల మేరకు మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో బుధవారం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ కార్య నిర్వహక కార్యదర్శి దేగల కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీనివాసులు, నవీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు దేగల శ్రీనివాసులు, గుమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గురుగుంట్లలో పించన్ల పంపిణీ
### -టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బండి పరుశురామ్

శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న బండి పరుశురామ్

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం పంచాయితీ గురుగుంట్ల గ్రామంలో టిఎన్ఎంఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర ఇశ బండి పరుశురామ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఒకరోజు ముందుగానే తమకు దసరా పండుగ వచ్చిందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగమయ్య, శివయ్య, ఈశ్వరయ్య, మారుతి, రామ్మూర్తి, భూషణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన

బుక్కరాయసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బుదవారం వ్యవసాయ ఉత్పత్తుల పై సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై జరిగిన అవగాహన సదస్సులో నోడల్ అధికారి అయిన మండల పరిషత్ అధికారి సదాశివం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమిప్రభుత్వం వ్యవసాయానికి సంబందించి అన్ని ఉత్పత్తుల పై12శాతం నుండి 5శాతనికి తగ్గించి రైతులకు లబ్ది చేకూర్చినదని తెలియజేశారు.అనంతరం మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లడుతూ ట్రాక్టర్ ఇంజిన్ పైన 12శాతంనుండి 5శాతనికి ట్రాక్టర్ పరికరాలైన టైర్లు,ట్యూబ్‌లు,హైడ్రాలిక్ పంపులపై 18 నుండి 5శాతానికి డ్రిప్‌లు స్ప్రింక్లర్స్ పంట కోత పరికరాల పై 12శాతం నుండి 5 శాతం,అమ్మోనియా,సుల్ఫురిక్ ఆసిడ్,నైటిక్ ఆసిడ్ కు సంబందించిన ముడిసరుకు పై 18 నుండి 5శాతానికి సూక్షమ పోయాక ఎరువుల,పాలక్యాన్ పై 12 నుడి 5కి తగ్గించి, రవాణచేసే వాహనాల పై ఉన్న పన్ను 28నుండి 18 శాతం తగ్గించడమైనది.ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ,మైక్రో ఇరిగేషన్ అధికారి హరిత,గ్రామ కార్యదర్శి టి.పెద్దశ్రీనివాసులు,గ్రామ ఉద్యాన సహాయకులు, బహుళార్త విస్తరణ అధికారులు,గ్రామ రైతులు తదితిరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు పలువురి ఎంపిక
### - పరిశీలించిన డిఎస్‌డిఓ మంజుళ

అనంతపురం సిటీ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరిగే బాక్సింగ్ పోటీలకు జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. నగరంలోని డిఎస్ఎ స్టేడియంలో అండర్-17, అండర్-19 బాలుర, బాలికల బాక్సింగ్ సెలక్షన్లను బుధవారం నిర్వ హించారు. ఈ సెలకన్ల తీరును డిఎస్‌డిఓ మంజుళ పరిశీలించారు. పారద ర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ సందర్భంగా అండర్-17 బాలికల విభాగంలోపలువురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కాగా డిఎస్‌డిఓ మంజుళ వారిని అభినందించారు. సెలక్షన్‌లను ఉమ్మడి జిల్లా క్రీడా కార్యదర్శిలు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మినారాయణ, సుహాసిని, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావుతోపాటు వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## గోశాల నిర్వహుకుడి నిర్లక్ష్యం వల్ల విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ఆత్మకూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త



గోశాలలో మృతి చెందిన సంజీవులు

గోశాల నిర్వాహుడి నిర్లక్ష్యం వల్ల ఒక కూలీ విద్యుత్ షాక్‌కు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పంపనూరులో గల శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది.బంధువులు తెలిపిన వివరాలు మేరకు ఆత్మకూరు మేజర్ పంచాయితీ పరిధిలోని కుర్లపల్లి గ్రామ నివాసి హరిజన సంజీవప్ప (35) కూలీ పనులు చేస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.రోజు వారి లాగే గురువారం పంపనూరులో గల గోశాలల్లో పని చేయుటకు వెళ్లాడని,అక్కడ పని చేస్తూండగా గోవుకు నీరు అందించే విద్యుత్ మోటర్ షాక్ తగిలి మృతి చెందాడని తెలిపారు.గోశాల నిర్వహుడు నిర్లక్ష్యం కారణంగానే సంజీవులు మరణించాడని,మృతికి కారణమైన గోశాల నిర్వహుడుపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జరిగిన సంఘటన స్థానిక పోలీసులుకు తెలిపగా పోలీసులు వచ్చి జరిగిన సంఘటనపై ఆరాధీశారు.మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,ధర్యాప్తు చేస్తామన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ సర్పంచ్ వరలక్ష్మి

ఆత్మకూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త



పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వరలక్ష్మి,సిబ్బంది

దశరా పండుగ పురష్కరించుకొని స్థానిక ఆత్మకూరు మేజర్ పంచాయితీ చెందిన పారిశుధ్య కార్మికులకు మేజర్ పంచాయితీ సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దశరా పండుగను కుటుంబసభ్యులతో సుఖశాంతులతో జరుపుకోవాలన్నారు. స్వచ్చతలో పాలుపంచుకునే కార్మికులను గౌరవించడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సాదిక్‌వలి,జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ,సిబ్బంది,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి సూపర్ జిఎస్‌టిపై ర్యాలీ - ఎంపిడిఓ భాస్కర్



ర్యాలీ చేస్తున్న ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది



ర్యాలీ చేస్తున్న వ్యవసాయ సిబ్బంది, రైతులు

శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నుంచి ఎంపిడిఓ భాస్కర్ ఆధ్వర్యంలో ఆ కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగభూషణరెడ్డి, ఏపిఓ శ్రీదేవి, ఈసి దామో దర్, ప్రతాప్, అక్బర్, పి-4 కోఆర్డినేటర్ రామలింగ, శింగ నమల పంచాయితీ సెక్రెటరీ తిప్పేస్వామి, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జిఎస్‌టి తగ్గింపుతో రైతులకు అనేక ఉపయోగాలు : మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ :** సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ.. శింగన మల రైతు సేవా కేంద్రంలో ట్రాక్టర్ల ప్రదర్శనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. ట్రాక్టర్ టైర్లు 18 నుంచి 5 శాతానికి, 12 రకాల బయో ఫెస్టిసైడ్స్ 12 నుంచి 5 శాతానికి, డ్రిప్, స్ప్రింక్లర్లు 12 నుంచి 5 శాతానికి జిఎస్‌టి తగ్గించడం జరిగిందని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు దాసరి గంగాధర్, రవిశంకర్, సి.వెంకటేష్, చిన్న జలాలపురం సుధాకర్, రామ్మోహన్, నరేష్, శ్రీనివాసులు, నర్సు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో చనిపోయిన వలస కార్మికుని కుటుంబానికి న్యాయం చేయండి !

రాప్తాడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఏఈ నిర్లక్షయం వల్ల మరణించిన వలస కార్మికుని ఎస్.కె బషీ కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని అదే విధంగా ఏఈని డిస్మిస్ చేసి ఏఈ పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ.. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోనే హంపాపురము గ్రామ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి లైన్ విద్యుత్ కాంట్రాక్టర్ అల్లు గోపాల్ నాయుడు మరియు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన వలస కార్మికుని ఎస్కే బసి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని 29 వ తేదీ సోమవారం నాడు ఎస్ఈ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని చనిపోయిన వలస కార్మికునికి నష్టపరిహారం మీద చర్యలు తీసుకోకుండా ఎస్ఈ, ఏఈని సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది. జిల్లా అధికారులు వలస కార్మికునికి వెంటనే నష్టపరిహారం కాంట్రాక్టర్ ఏఈ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి అని కాంట్రా క్టరును బ్లాక్లిస్టులో పెట్టి అరెస్టు చేయాలి. వారం లోపు ఏఈని డిస్మిస్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేసి కాంట్రాక్టర్ ఏఈ, ద్వారా నష్టపరిహారం ఇప్పంచని ఎడల తిరిగి ఎస్ఈ ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో వలస కార్మికునికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఉధృతం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా వెంకటేష్, సిఐటియు మండల నాయకులు పోతులయ్య, బ్రహ్మయ్య ప్రతాపు లక్ష్మన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

కదిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 33వ వార్డులో ఎన్టీఆర్ భరోసా, సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడు తూ.. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించనంత పెన్షన్ డబ్బును ఆంధ్రప్ర దేశ్‌లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అందజేయడం గర్వించ దగ్గ విషయమన్నారు. ప్రతి నెలా దాదాపు 63 లక్షల మందికి సుమారు రూ.27 45 కోట్ల నిధులు పెన్షన్ రూపంలో పేదలకు పంపిణీ చేస్తున్నామన్నారు. 16 నెలల కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.48వేల కోట్లు పెన్షన్ నిధులను పంపిణీ చేశామన్నారు. ఇటీవల పెన్షన్ పొందుతూ భర్త మరణిస్తే అతని భార్యకు వెంటనే పెన్షన్ అందించే విధం గా చర్యలు తీసుకున్నామ న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతిపథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టీడీపీ నాయకులు బావుద్దీన్, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్

## శ్రీవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

కదిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ దర్శనాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ బుధవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి చార్యులు, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దసరా శరణ్ణవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు వేంకటేశ్వర స్వామి అవతర అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి నిత్యకైంకర్యములు, అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి స్వామివారిని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసా దాన్ని కలెక్టర్ దంపతులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిఎస్‌పి శివనారాయణ స్వామి, తహశీల్దారు మురళీ కృష్ణలు, సిబ్బంది పాల్గొన్నారు.



స్వామివారి చిత్రపటాన్ని కలెక్టర్ దంప తులకు అందజేస్తున్న అర్చకులు, ఆలయ ఈఓ



స్వామివారి దర్శనం చేసుకుంటున్న జిల్లా కలెక్టర్

## జీఎస్టీలో సంస్కరణలను తీసుకొచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం
### - గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి

పామిడి, అక్టోబర్ 01 ప్రభాతవార్త

భారతదేశంలో నిరుపేద ప్రజల ఉపయోగార్థం ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చిందని గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ బుధవారం అధికారులు, ఎన్డీఏ శ్రేణులు కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎల్‌డిఓ విజ యలక్ష్మి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశీయ ఉత్పతులను కొనుగోలు చేస్తూ దేశాభివృద్దిలో బాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుం దన్నారు. జీఎస్టీ సంస్కరణల కారణంలో భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తద్వార ప్రజల జీవితాల్లో అనేక మార్పులు సంభవిసా ్తయన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు వ్యవసాయ విద్యా వాపార రంగాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వివరించారు.

**ప్రజారోగ్యంలో శానిటేషన్ సిబ్బంది పాత్ర కీలకం :** ప్రజారోగ్యంలో శానిటేషన్ సిబ్బంది పాత్ర కీలకం అని గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి అన్నారు. విజయదశమి పండుగను పురష్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి శానిటేషన్ సిబ్బందికి నిత్యవసర సరుకులు దుస్తులను పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రతకు నిరంతం శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న శానిటేషన్ సిబ్బందికి నిత్యవసర సరుకులు, దుస్తులను పంపిణీ చేయటం తనకెంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు. మానవునిగా జన్మించిన ప్రతిఒక్కరూ సమా జంలో విలువలతో జీవించటం చాలా అవసరం అంటూ ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, వ్యవసాయ అధికారి విజ య్‌కుమార్, ఏపిఓ ఆదినారాయనమ్మ, టిడిపి నాయకులు ముసలిరెడ్డి, జింకల సంజీవకుమార్, గ్రామపంచాయతీ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ ర్యాలీ చేపడుతున్న దృశ్యం



.శానిటేషన్ సిబ్బందికి నిత్యవసర సరుకులు, దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం.

## శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో పార్వతీదేవి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



అమ్మవారిని రాజరాజే శ్వరిదేవిగా అలంకరించిన దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు బుధవారం శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. పెద్దఎత ్తన భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమో హన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌నగర్‌లో పెన్షన్లు పంపిణీ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్ నగర్‌లో బుధవారం వార్డు కౌన్సిలర్ మల్లికార్జున లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయం నుండి సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చెప్పిన మాట ప్రకారం వికలాంగులకు 6 వేలు, మంచానికే పరిమితమైన పెన్షన్ లబ్ధిదారులకు 15 వేలు, వృద్ధులు, వితంతువులకు 4 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు. దేశంలో అత్యధికంగా పింఛన్ ఇస్తున్న ప్రభుత్వంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వానికే ఆ ఘనత దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



రమేష్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అమ్మవారిశాలలో జరుగుతున్న వేడుకల్లో బుధవారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందచేశారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో కాళికాదేవి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణంలోని వడ్లపా లెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు బుధవారం శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



రైటప్ : కాళికాదేవి : రాజరాజేశ్వరిదేవి అలంకారంలో కాళికాదేవి

## శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

పామిడి, అక్టోబర్ 01 ప్రభాతవార్త



శ్రీ రాజరాజేశ్వరీదేవిగా అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి

శ్రీ మత్కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా బుధవారం శ్రీ వాసవి కన్యకారమేశ్వరి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం గంగతీర్థ సేవ, అభిషేకం, అర్చన, శాంతి హోమం నిర్వహించారు. రాత్రి నవరాత్రులు నవదాన్యాలు మహిళలచే హారతుల కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృఫకు పాత్రులయ్యారు.

## అనంతపురం జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ పి జగదీష్

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజలంద రూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు.దేవి ఉత్స వాలు జరిగే దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘాపాపిల్లాన్ మొబైల్ డివైస్ ద్వారా అనుమా నితులను చెక్ చేస్తున్న పోలీసులు అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ సుఖసం తోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు. దేవి నవరాత్రి ఉత్సవాలు మరియు దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు చేపట్టారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాలున్న ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛ్నీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశారు. గస్తీ పెంచారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హోల్డ్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. వీటితో పాటు డ్రోన్ కెమేరాలను ఎగురవేసి భక్తాదుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణపై దృష్టి సారించారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కమలమ్మ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పింఛన్ పంపిణీ చేస్తున్న కమలమ్మ

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం రాష్ట్ర ఎస్సి (మాల) కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆమె వార్డులోని లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఒకే సారి పింఛన్లు పెంచి లబ్దిదారులకు అందచేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన విజయ్‌కుమార్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఫించన్ మొత్తాన్ని అందచేస్తున్న కౌన్సిలర్ విజయ్‌కుమార్

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను బుధవారం తాడిపత్రి పట్టణంలోని 33వవార్డు నందలపాడులో కౌన్సిలర్ విజయ్‌కుమార్ పెన్షన్‌దారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల సూచనల మేరకు ఆయన వార్డులోని 322 మంది వృద్ధాప్య, వితంతు, వికలాంగులు. డిఎంహెచ్‌ఓ పెన్షన్లకు సంబం ధించి 14,48,500 రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్‌కుమార్, సచివాలయం అడ్మిన్ శబ్నం, సిబ్బంది రామయ్య, రవిత, అపర్ణ, ఇజ్రాయిల్, రామాంజినేయులు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు

యల్లనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు బుధవారం మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 34వవార్డులో పెన్షన్లు పంపిణీ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని 34వవార్డులోని అవ్వతాతలకు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గూడ రంగనాథ, యూనిట్ ఇన్‌చార్జ్ పావురాల శీనయ్య, స్టోర్ డీలర్ చిట్టిబాబు. 269, 270 బూత్ ఇన్‌చార్జ్‌లు కె.రాజారెడ్డి. సూరి. మౌళి. రాజేష్, సచివాలయం సిబ్బంది వేణు, రంగస్వామి. లక్ష్మయ్య. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యల్లనూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

యల్లనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న ఎస్ఐ రామాంజనేయరెడ్డి

యల్లనూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా యల్ల నూరు పోలీస్‌స్టేషన్‌లో బుధ వారం ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఇందులో భాగంగా రికార్డులు, ఆయుధాలను పూలు, మామిడి తోరణాలతో ఆలంకరించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ వాహనాలకు పూజలు నిర్వహించారు.

కదిరి పురపాలక సంఘము

**బహిరంగ వేలము ప్రకటన**

పట్టణము నందు ఉన్నటువంటి ప్రతి చికెన్ షాపు (దాదాపు 100 చికెన్ షాపులు) నుండి వెలువడుతున్న చికెన్ వేస్టును ఒక సంవత్సరము పాటు అనగా తేది: 08.10.2025 నుండి తేది: 07.10.2026 వరకు సేకరించుకొనుటకు గాను తేది: 07-10-2025న మంగళవారము సాయంత్రము 4.00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. వేలములో పాల్గొను వారు కమిషనరు, కదిరి పురపాలక సంఘము పేరుతో రూ. 2.00 లక్షలు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి వేలము నందు పాల్గొనవలెను. ఏదైనా అనివార్య కారణముల వలన వేలమును రద్దు పరుచుటకు లేదా వాయిదా వేయుటకు కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు.

(పూర్తి వివరముల కొరకు కార్యాలయ పనివేళల యందు ఫోన్ నెం. 8121200845 కు సంప్రదించగలరు)

సం/- కమిషనరు, కదిరి పురపాలక సంఘము.

04ATP01_04ATP01.qxd 01-10-2025 PM 11:19 Page 1



# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

## - శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు.

ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం వేరు వేరు ప్రకటనలు విడుదల చేశారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులు, సిరి సంపదలు వెల్లివిరియాల న్నారు. పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.


రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# అవ్వా తాతలు దివ్యాంగులు ముఖాల్లో చెరగని చిరునవ్వులు

## కలుగోడు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ.

గుమ్మఘట్ట అక్టోబర్ 01 ప్రభాత వార్త

చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వం సూర్యోదయం నుండే పేదల ఇంటి ముంగిటకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తుంటే ఎంతో గర్వకారణంగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆనందం వ్యక్తపరి చారు. గుమ్మఘట్ట మండలం కలుగోడు గ్రామంలో బుధవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ల పం పిణీ కార్యక్ర మాన్ని తన చేతుల మీదుగా నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంద న్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించనంత పెన్షన్ సొమ్ము చంద్ర బాబు నాయకత్వంలో మన రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుండటం గర్విం చదగ్గ అంశమన్నారు.

ప్రతినెల దాదాపు 63.50 లక్షల మందికి సుమారు రూ. 2745 కోట్లు పెన్షన్ రూపంలో పేదలకు అందించడం జరుగు తోంద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 16 నెలల కాలంలో రాష్ట్రవా ్యప్తంగా రూ.48 వేల కోట్లు పెన్షన్ సొమ్ము పంపిణీ చేసినట్లు తెలియ జేశారు. పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే అతని భార్యకు వెంటనే పెన్షన్ అందిస్తామన్నారు. కలుగోడు గ్రామంలో ఇటీవల ఇద్దరు మహిళలకు వితంతు పెన్షన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి వెళ్లినప్పటికీ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే చంద్ర బాబు లాంటి నాయకుడు ఉండటం వల్లే అది సాధ్య మవుతోందనిస్పష్టం చేశారు. సమాజంలో, కుటుం బంలో వృద్ధులు ఆనందంగా, గౌర వంగా జీవించాలన్న ఈ ప్రక్రియ నిర్వి రామంగా కొనసాగాల న్నారు. ముఖ్యమంత్రి చంద్రబా బు ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని ప్రతి పేద కుటుం బం ఆ భగవంతుని ప్రార్థించాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈకా ర్యక్రమంలో తహశీల్దార్ రజాక్ వలి, ఎంపీడీఓ జయరాములు, ఏ పి ఎం నారాయణ స్వామి, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంఛార్జి కాలువ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు, బైరవాని తిప్ప ప్రాజెక్టు చైర్మన్ కాలువనాగ రాజు, బేలోడు సంజీ వశ్రీరా ములు, ముత్తయ్య, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న కృష్ణ బెస్త మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి అంజి, బెస్త సురేష్,పై దొడ్డి రాజు,బిటిపి కుమర్‌స్వామి, రాజు, సత్యనారాయణ, కెపి కుంట రాముడు, కలుగోడు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు


పింఛన్లు పంపిణీ చేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

# ఐదేళ్లలో వైసీపీ నాయకులు ఏఒక్క గ్రామంలో కూడా పర్యటించిన దాఖలాలు లేవు

శెట్టూరు. అక్టోబర్ 1 ప్రభాతవార్త.

ఐదేళ్లలో వైసీపీ నాయకులు ఏఒక్క గ్రామంలో కూడా పర్యటించి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవు ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లను స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని అంబెద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం 50 వేలు, చర్చి నిర్మాణం కోసం 25 వేల రూపాయలు స్వంత నిధులు అందజేసిన ఎమ్మెల్యే1వ తేది ఇంటి వద్దకే పింఛన్లు అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఎమ్మెల్యేజిల్లాలో 2,82,332 మంది లబ్ధిదారులకు 125. 73 కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నాం ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలుఅధికారంలోకి వచ్చిన వెంటనే 5కీలక హామీలు నెరవేర్చాం పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి అందించాం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయి అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అందుకు ముఖ్య కారకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలుపు తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు.. నేడు అనంతపురం జిల్లా శెట్టూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లు పంపిణీలో టీడీపీ నాయకులు, గ్రామస్థులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు.. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘజమాలతో ఘన స్వాగతం పలికారు.. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకు న్నారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క రోజు కూడా ఏ గ్రామంలో కూడా పర్యటించి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని ఏ గ్రామంలో చూసిన సమస్యలు తిష్ట వేసుకున్నాయని నేడు వాటిని తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు..గ్రామంలో ఆగిపోయిన అంబెద్కర్ విగ్రహం కోసం స్వంత నిధులు 50 వేల రూపా యలు అంద జేశారు. చర్చి నిర్మాణం కోసం 25 వేల రూపా యలు స్వంత నిధులు అందించారు..మసీదులో ముస్లిం సోదరులు ఎమ్మెల్యే గారిని సన్మానించారు. ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరగా తప్పకుండా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు


పింఛన్దారుని ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పరిటాల సునీత, శ్రీరామ్

## - మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు
## - అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పరిటాల కుటుంబ సభ్యులు

రామగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళవారం మహిషాసుర మర్దిని అవతారంలో ఎల్లమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ఉత్స వాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడలు పరిటాల జ్ఞానతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిమీద ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దంప తులు ఆకాంక్షించారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు


అన్న ప్రసాద వితరణ గావిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు

# ఉపాధి కల్పిస్తారా..ఉద్యమ బాట పట్టాలా..!

## ః అదానీ కంపెనీ ఎదుట నిరుద్యోగ యువత నిరసన

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 1, ప్రభాతవార్తః

స్థానికంగా నిరుద్యోగ యువత ఉపాధి లేక అల్లాడుతుంటే స్థానికేతరులకే ప్రాధాన్యత ఇస్తూ తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ బోయరెడ్డిపల్లి సమీపంలోని అదానీ కంపెనీ ఎదుట పలువురు నిరుద్యోగ యువకులు బుధవారం ఆందోళన బాట పట్టారు. అదానీ కంపెనీ ప్రధాన గేటు వద్ద బైఠాయించి కంపెనీ తీరుకు నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగం అంతమవ్వా లని, ఉద్యోగాలివ్వండి..యువత భవిష్యత్తును కాపాడండి అంటూ రాసిన ప్లకార్డులను చేతబూని నిరసన నినాదాలు చేశారు. యాడికి, కమలపాడు గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది నిరుద్యోగ యువకులు అదానీ కంపె నీ వద్దకు తరలివచ్చి నిరసన నినాదాలు చేశారు. మా గ్రామాల చుట్టుపక్కల సిమెంటు కర్మాగారాలు వస్తే మా బతుకులు మారతాయని, ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంలో స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారులు చెబితే నమ్మి మా గ్రామాల ప్రజలు సమ్మతిస్తే ఇప్పుడేమో స్థానికేతరులకే ప్రాధాన్యత కల్పించడం ఏమిటని వారు కంపెనీ సిబ్బందిని నిలదీశారు. ఫ్యాక్టరీ నిర్వహణ, నిర్మాణం వల్ల స్థానికంగా ఎదుర్యే సమస్యలను మేము భరిస్తుంటే ఎక్కడెక్కడి నుంచో కొత్త వ్యక్తులను తెచ్చి ఉపాధి కల్పించడం ఎంత వరకు సమంజస మని ఆ యువకులు ప్రశ్నించారు. మా గ్రామా లకు సంబంధించిన భూముల ను ఫ్యాక్టరీల కోసం కోల్పోయి కనీసం వ్యవసాయ కూలీ పనులు కూడా చేసుకునేందుకు అవకాశం లేదని, అర్హతకు తగిన ఉపాధి కల్పించాల్సి న పరిశ్రమలు నిర్లక్ష్యం వహించడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆ యువకులు నినదించారు. ఉపాధి కల్పిస్తారో ఉద్యమ బాట పట్టాలో కంపెనీ అధికారులే తేల్చాలని నిరుద్యోగ యువకులు కులశేఖర్, ఓబులేసు, మోహన్ తదితరులు కంపెనీ సిబ్బందితో వాదించారు. హెచ్ఆర్‌కు సంబంధించిన అధికారులు అందుబాటులో లేరని, సోమవారం వారు వచ్చిన తర్వాత చర్చించి తగిన న్యాయం చేస్తామని సిబ్బంది హామీనివ్వడంతో ఆ యువకులు శాంతించి వెనుదిరిగారు.


అదానీ సిమెంట్స్ గేటు వద్ద నిరుద్యోగ యువకుల ఆందోళన


అదానీ కంపెనీ సిబ్బందితో మాట్లాడుతున్న యువకులు

# రేణుకా యల్లమ్మ దేవాలయంలో చండీ హోమం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఈరోజు నగరంలోని జీసెస్ నగర్ నందు కొలువై వున్న రేణుకా యల్లమ్మ దేవాలయం నందు అశేష భక్తజనుల సమక్షంలో లోక కళ్యాణార్థం చండీ హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


జీసెస్ నగర్ నందు కొలువై వున్న రేణుకా యల్లమ్మ


చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

## బుక్కరాయసముద్రం ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం

బుక్కరాయసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి సునీత పై అవిశ్వాస తీర్మానం తెరపైకి వచ్చింది.ఈ మేరకు మండలంలోని 13 మంది వైఎస్సార్సీపీ ఎంపీటీసీలు జిల్లా కలెక్టర్,ఆర్డీవో,డిప్యూటీ సీఈఓలకు వినతి పత్రాన్ని సమర్పించిన విషయం తెలిసిందే,ఇందులో భాగంగా బుధవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడిఓ సదాశివం కు ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి తో పాటు మిగిలిన 12మంది ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మాన నోటీసు అందజేశారు.వైఎస్సార్సీపీ తరుపున గెలిచి అనంతరం టిడిపి లో చేరిన ఎంపీపీ దాసరి సునీత పై తీవ్ర ఆరోపనలు చేస్తూ ఎంపిటీసీలు మండిపడ్డారు.పరిపాలన పై విశ్వాసం కోల్పోయం అంటూ వారు స్పష్టం చేశారు.మండల పరిదిలో 19 ఎంపీటీసీ స్థానాల్లో 13 స్థానాలు వైఎస్సార్సీపీ అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే,ప్రస్తుతం ఈ 13 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి కి మద్దతుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలతోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్,గ్రామ సర్పంచు పార్వతి,వైసీపీ నాయకులు పూలనారాయణస్వామి,ముత్యాలుశీనా,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి వరికూటి కాటమయ్య,నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు సాకే లక్ష్మినారాయణ,అన్నేరి ఆదినారాయణ,చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి,పూల రంగనాథ్,కాల్వ సాయి, పూల రవి,పవన్‌సాయి,తదితిరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాలకు వరం

## - అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఆయన టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో తిరుగుతూ వ్యాపారులు, ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా కానుకగా దేశ ప్రజలకు డబుల్ ఇంజన్ సర్కార్ సూపర్ జీఎస్టీతో ఎన్నో ప్రయోజనాలను చేకూర్చిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి తగ్గిన జీఎస్టీతో నెలకు దాదాపు 15 వేలు ఆదా అవుతుందన్నారు. ప్రధానం గా 90 రకాల నిత్యావసరసరుకులపై జీరో శాతం జీఎస్టీ పరిగణలోకి తీసుకొ చ్చామన్నారు. వ్యవసాయ యంత్రాలపై 12 శాతం నుండి 5 శాతానికి, ఆరోగ్య జీవిత బీమా స్కీము లకు 18 శాతం నుండి జీరో శాతానికి తీసుకు రావడం జరిగిందన్నారు. వ్యాపారులకు కూడా విక్రయాలు పెరగడం ఆనందంగా ఉందన్నారు. జీఎస్టీ ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, నాయకులు తలారి మస్తానప్ప, బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సెల్ మెంబర్ న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్, ఫజులు, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, కౌన్సిలర్లు నాగరత్న, మెహరు న్నిసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ :** ముఖ్యమంత్రి సహాయనిధి కింద నియోజకవర్గ వ్యాప్తంగా 47 మందికి మంజూరైన 24.65 లక్షల రూపాయల చెక్కులను బుధవారం పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలిపారు.


జీఎస్టీ ప్రయోజనాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# సూపర్ జిఎస్టితో దిగిరానున్న ధరలు

## సూపర్ సిక్స్‌తో లాభం.. సూపర్ జీఎస్టీతో పొదుపు
## జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నా రు. బుధవారం బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పాల్గొని ప్రజలకు జీఎస్టీ వల్ల ఎటువంటి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుతుందో వివరించారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయాని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరు గుపడుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ బిళీగి ను తగ్గించటం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక పక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ నేడు మరొక పక్క సూపర్ జిఎస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు నిత్యవసర ధరలు అందుబాటులోకి రానున్నాయని అంతేకాకుండా టీవీలు ఏసీలు ట్రాక్టర్ కార్లు పై ధరలు తగ్గి లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరనున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వ్యాపారులు, ప్రజాలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నల్లమ్మ గుడి బ్రిడ్జిను అభివృద్ధి చేయండి మండల కేంద్రమై న బుక్కపట్నం సమీపంలోని బుక్కుఎట్నం నుండి పుట్టపర్తి కి పోవు మార్గము నల్లమ్మ గుడి వద్ద బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుం దని, ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది కావున నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్లకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అలాగే హిందూ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ మరియు చౌడమ్మ గుడి వద్ద డిగ్రీ కళాశాల చాలా రోజులుగా నిర్మాణం నిలిచిపోవడం జరిగింది దానిని కూడా పునర్నిర్మానం చేయాలని, అలాగే తహసి ల్దార్ కార్యాలయం మరమ్మతులు చేయాలని కోరుతూ, జనసేన నాయకులు తోట అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.


సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# భక్తిశ్రద్ధలతో సాగిన శ్రీనివాస కళ్యాణం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం వైద్యం అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం భక్తిశ్రద్ధలతో సాగింది బుధవారం అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న బాలాజీ ప్రార్థన మందిరం లో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యాలు సైతం కళ్యాణోత్స వ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత అర్చకులు ఉత్సవ మూర్తిని సుందరంగా అలంకరించి కళ్యాణం మండపంలో తీర్చిది ద్దారు . అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు కళ్యాణోత్స వ వేడుకలకు విశేషంగా భక్తులు హాజరై స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నాదాన కార్యక్ర మంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనారు. ఈ కార్యక్రంలో కృష్ణ మూర్తి, కోనేటి సాయి ప్రసాద్, పున్నం విజయ భాస్కర్, తొండపునాటి రమేష్, బళ్లారి వెంకట రాముడు, జీ.వీ. రమణ, ఆదెన్న సత్య నారాయణ, పద్మజ, సూ ర్యనారాయణ, ప్రభాకర్ లింగమయ్య, మనోహర్, మధు సూదన్, రామకృష్ణ , పావ ురాల చంద్రశేఖర్, నాగభూ షణం, దండు శ్రీనివాసులు, ,దేశం శెట్టి నాగేంద్ర బాబు, రంగనాయకులు, బళ్లారి శ్రీనివా సులు, బళ్లారి చలపతి తదితరు లు పాల్గొన్నారు.


శ్రీనివాస కళ్యాణోత్సవం వేడుకల్లో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

# అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 1 ప్రభాతవార్త

పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామా తను ప్రార్థించిన జిల్లా ఎస్పీ అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని పోలీసులు వినియోగించే ఆయుధాలకు మరియు వాహనాలకు బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పోలీసు ఆయుధగారం ఆవరణలో దుర్గామాత చిత్రపటాన్ని మరియు అన్ని రకాల తుపాకులను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కర్పూర హారతి ఇచ్చి జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామాత చిత్ర పటాన్ని ప్రార్థించారు. అనంతరం మోటా రు ట్రాన్సుపోర్టు విభాగానికెళ్లి పోలీసులు నిత్యం వినియోగించే ద్విచక్ర వాహనాలు, కార్లతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరియు అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఉపయోగించే వాటర్ కేనన్ … మందు పాతరలు నిర్వీరం చేసే వజ్ర వాహనాలకు ఎస్పీ పూజలు చేశారు. అనంతరం పొడగించిన సబ్సిడరీ క్యాంటీన్ భవనాన్ని ప్రారంభించి ఆయుధ పూజ చేశారు. ఆతర్వాత డిపిఓ ముందు ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఫిరంగి వద్ద మరియు పోలీస్ పెట్రోల్ బంకులలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ రూరల్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశులు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐలు ధర ణీ కిశోర్ , క్రాంతికుమార్, జగదీష్ , శ్రీకాంత్ , శాంతిలాల్ , వలీబా షా, జయపాల్ రెడ్డి, ఆర్ఐ లు పవన్ కుమార్ , మధు, బి సూపరిం టెండెంట్ ప్రసాద్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.


అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఎస్పీ ఆయుధ పూజ

# ఎన్‌పి కుంటకు కందికుంట జీఎస్టీ సూపర్ సిక్స్ టాక్టర్ ర్యాలీ

నంబులపూలకుంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఎన్‌పి కుంటకు కందికుంట మండల కేంద్రంలో జీఎస్టీ సూపర్ సిక్స్‌పై టాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జీఎస్టీ పై మాట్లాడుతూ.. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ జీఎస్టీ 2.0 వల్ల రైతు గతంలో 4 శ్లాబుల్లో జీఎస్టీ ఉండగా ఇప్పుడు వాటిని రెండే శ్లాబులకు కుదించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. ట్రాక్టర్ టైర్లు 18 నుంచి 5 శాతానికి, 12 రకాల బయో ఫెస్టిసైడ్స్ 12 నుంచి 5 శాతానికి, డ్రిప్, స్ప్రింక్లర్లు 12 నుంచి 5 శాతానికి జిఎస్‌టి తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే కొన్ని వస్తువులపై పన్నును సున్నా చేసిందన్నారు. దీంతో ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తు వుల ధరలు భారీగా తగ్గి, పం డుగ ఆనందం రెట్టింపు అయ్యింది వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో తీ సు వెళ్ళవలసిన బాధ్యత నాయకులది కార్యకర్తలది అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఇటీవల డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు సంబందించిన శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు.బుధవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని విజయభారతి డిఈడి కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాటులను పరిశీలించారు.అనంతరం సంబందిత శాఖల అధికారులతో మాట్లడుతూ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ద్వారా ఆదేశాలను జారిచేసిన నేపత్యంలో ఇటీవల డీఎస్సీ 2025లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 3నుండి 10వరకు జరుగునందున ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 4శిక్షణ కేంద్రలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా ప్రస్తుత శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు అవసరమైన మేరకు వసతులు ఉల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో ఉ ం ట ు ం ద ని అందువల్ల ఎంపికైన ఉ పా ధ్యా య ు లు తప్పనిసరిగా శిక్షణకు హా జ ర ు కా వా ల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.శిక్షణ తరగతులకు ఎంపిక హాజరు కానివారికి మరల రాష్ట్ర స్థాయిలో శిక్షణతరగతులు ఉంటాయన్నారు.వంద శాతం హాజరుకావాలి.శిక్షణ తీసుకుంటున్నవారికి మౌళికవసతులు కల్పించాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు 250 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్వశిక్షణ అభియాన్ ఏపీసి శైలజ,డిఈఓ ప్రసాద్‌బాబు,ఎంఈఓ సమీదా,తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి,ఇన్‌చార్జి ఎంపిడిఓ సదాశివా,తదితిరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్